48

# దృష్టిని కేంద్రీకరించి నిలుపుట

## (15:1-8)

ఆస్ట్రేలియాలో నా జీవితం ఒత్తిడిగా ఉన్న దినాల్లో, నా కన్నుల దృష్టిని కేంద్రీకృతం చేయుట కష్టమయ్యింది. నా దృష్టిని నేను మళ్లించినప్పుడు ప్రతిదీ చెరిగిపోయినట్టు కన్పించేది. కారు నడపడం నాకు అపాయకరంగా మారిపోయింది. కంటి జబ్బులనుండి మెదడులో పుండ్లవరకు ప్రతివిధమైన పరీక్షలు నామీద జరిగించారు. చివరికి నా సమస్య అలసటయని డాక్టరు తేల్చాడు. అది కొనసాగినప్పుడు, ఆ రోగం భయంకరంగా ఉంది. దృష్టిని కేంద్రీకరించకపోవుట భీతిగొలిపేదిగా ఉంటుంది.[1]

నేను ఆస్ట్రేలియాలో అనుభవించిన ఒత్తిడి ఆది క్రైస్తవులు అనుభవించినదానితో పోలిక లేనిదైయుంటుంది. దేవునిమీదను, నిజంగా విలువైనవాటిమీదను దృష్టి నిలపడం వారికి కష్టంగా ఉండింది. వేదింపబడుతున్న క్రైస్తవులు సరియైన దృక్పథం కలిగియుండేలా చేయడం ప్రకటన వ్రాయడంలో ఒక ఉద్దేశమైయుంది – అటు యోహాను దినాల్లోను, మన దినాల్లో కూడ.

15, 16 అధ్యాయాలు ఏడు ఉగ్రత పాత్రలను గూర్చి తెలుపుతాయి, ఈ ఉద్దేశానికే అవి తోడ్పడతాయి. ఈ పుస్తకంలో 15వ అధ్యాయం అతి చిన్నది, ఇది పాత్రలను పరిచయం చేస్తుంది, 16వ అధ్యాయంలో పాత్రలు కుమ్మరింపబడతాయి. ఈ పాఠంలో 15వ అధ్యాయం చదువుతాం. ఈ తరువాత వచ్చే మూడు పాఠాలలో 16వ అధ్యాయం చదువుతాం.

"దృశ్యమైనవాటిని చూడక అదృశ్యమైనవాటినే నిదానించి" చూడమని పౌలు ప్రతి క్రైస్తవుని సవాలు చేశాడు "ఏలయనగా దృశ్యమైనవి అనిత్యములు; అదృశ్యమైనవి నిత్యములు" (2 కొరింథీయులకు 4:18). ప్రకటన 15లో మూడు "అదృశ్యమైన సంగతులు గోచరిస్తాయి," వాటిమీద నీవు, నేను దృష్టి నిలపాలి.

### దేవుని ఏర్పాట్లు మీద దృష్టి నిలుపు (15:1)

అధ్యాయం ఈ విధంగా ఆరంభమౌతుంది, "మరియు ఆశ్చర్యమైన మరియొక గొప్ప సూచన[2] పరలోకమందు చూచితిని" (1ఎ వ.). మొదటి "సూచన" యోహాను చూచినది సూర్యుని ధరించుకొనిన స్త్రీ (12:1), రెండవది ఎఱ్ఱని మహా ఘటసర్పము (12:3). ఇది "మరియొక సూచన," మూడవదియు మరియు గ్రంథములో చివరిదియునై

యున్నది. మొదటి సూచన దైవిక ఉద్దేశం కొరకైన సూచన; రెండవది సాతాను వ్యతిరేకతకైన సూచన; మూడవది కడపటి విజయపు సూచన.

యోహాను చూచిన "సూచన" యిది: "అదేమనగా, ఏడు తెగుళ్లు చేత పట్టుకొనియున్న యేడుగురు దూతలు,[3] ఇవే కడవరి తెగుళ్లు; వీటితో దేవుని కోపము సమాప్తమాయెను"[4] (1వ వ.).[5]

ఇది మూడవదియు ఏడు తీర్పులకు కడపటి చక్రమునైయున్నది: మొదటిది ఏడు ముద్రలు (4నుండి 7 అధ్యాయములవరకు), రెండవది ఏడు బూరలు (8నుండి 11 అధ్యాయములవరకు), మూడవ వరుస "ఏడు తెగుళ్లు" అని 15:1లో పిలువబడింది.

"తెగులు" అనే పదం ఐగుప్తుమీద పడిన పది తెగుళ్లను గుర్తుచేస్తుంది – "దృశ్యాన్ని నిజంగా నడిపిస్తున్న ఫరోకు దేవుని పది పాఠాల కరెస్పాండెన్స్ కోర్సు."[6] ప్రకటన 15, 16లను పూర్తిగా అభినందించడానికి గాను, ఐగుప్తునుండి ఇశ్రాయేలీయులు తరలిపోయిన సమయాన్ని నీవు రివ్యూ చేయవలసియుంటుంది; ఎందుకంటే ఈ అధ్యాయాలలో, "యోహాను పుస్తకంలోని ఏ యితర భాగం కంటెను నిర్గమకాండము యొక్క టైపోలజీ (విధానం) సంపూర్ణంగాను, క్రమబద్ధంగాను ఉపయోగింపబడింది."[7] "తెగుళ్ల" యొక్క అలంకార భాష ప్రకటనలో ముందుగా వినియోగింపబడింది (9:20; 11:6), అయితే ఈ తెగుళ్లు విశేషమైనవి. వీటిని "కడవరి" తెగుళ్లని పిలిచారు.[8]

అధ్యాయం తదుపరి భాగంలో, తెగుళ్లు "దేవుని కోపముతో నిండియున్న యేడు బంగారు పాత్రలని" పిలువబడింది (15:7). త్రిచక్ర తీర్పు ఏదోరకంగా సమాంతరాలుగా ఉంది, కాని దాని పురోగతి యిలా వివరించబడింది:

చక్రం 1 – ముద్రలు విప్పబడ్డాయి: ప్రకటన.
చక్రం 2 – బూరలు ఊదబడ్డాయి: హెచ్చరిక.
చక్రం 3 – ఉగ్రత పాత్రలు పోయబడ్డాయి: శిక్ష.

బూరలకును, పాత్రలకును దగ్గర సంబంధముంది,[9] అయితే ప్రాముఖ్యమైన వ్యత్యాసం స్పష్టమయింది: బూరలైతే భూమియొక్క మూడవ భాగమును బాధించడానికి పరిమితి చేయబడ్డాయి (8:7–12; 9:15, 18), పాత్రల ప్రభావం లేక ఫలితం మీద ఏ హద్దులు నియమించబడలేదు. ఏమియు మిగల్చలేదు; దేవుని ఉగ్రత దాని పూర్ణమైన బలముతో పోయబడింది.

ఈ వ్యత్యాసం యొక్క ప్రాముఖ్యత విషయమై మన తరువాత పాఠంలో తంటాలు పడతాం. ప్రస్తుతానికి, రెండు పాఠాలమీద మనం దృష్టి నిలుపుదాం: (1) దేవునికి సంకల్పం (ఏర్పాటు) ఉంది; (2) దేవుడు తన సంకల్పాన్ని జరిగిస్తున్నాడు.

ఇవి గుర్తుంచుకోవలసిన ప్రాముఖ్యమైన సత్యాలు: ఏ కాలంలోనైనా, దేవుని ఉద్దేశాలను మనం గ్రహించినా, గ్రహించకపోయినా, మన జీవితాల పట్ల దేవుని సంకల్పముంది మరియు ఆయన ఉద్దేశాలు నెరవేర్చబడుతూ ఉంటాయి అని మనం రూఢి కలిగియుండాలి. "దేవుని ప్రేమించువారికి, అనగా ఆయన సంకల్పముచొప్పున

పిలువబడినవారికి, మేలుకలుగుటకై సమస్తమును సమకూడి జరుగుచున్నవని యెరుగుదుము" (రోమా 8:28).

జీవితంలో సరియైన దృక్పథం కలిగియుండడానికి, దేవుని సంకల్పంపై దృష్టి నిలుపు.

## దేవుని శక్తిపై దృష్టి నిలుపు (15:2-4)

మొదటి వచనంలో తెగుళ్లతో ఉన్న దూతలు పరిచయం చేయబడినందున, ఆ శోకములను వెంటనే పంపివేయాలని మనం ఎదురు చూస్తూ ఉంటాం. దానికి మారుగా, మొదట ఆరాధనా దృశ్యమొకటి ఉంది (2-4 వచనాలు). (పేజీ 109 చూడు.) ఈ చక్రములు ప్రతి ఒక్క దానిలోను ప్రాథమిక నమూనాగా ఆరాధన భాగమైయుంది: ముద్రల దృశ్యానికి 4, 5 అధ్యాయాలు మనలను సిద్ధపరచాయి. ఈ రెండు అధ్యాయాలలో సంపూర్ణ భాగంగా ఆరాధనా దృశ్యం నిర్మింపబడింది (4:8-11; 5:8-14). ఏడు బూరల భాగంలో, దూతలు (8:2) బూరలను మ్రోగించడానికి ముందు (8:6, 7), పరిశుద్ధుల ప్రార్థనలు పైకి వెళ్లాయి (8:3, 4). దేవుని ఏర్పాట్లు, ఉద్దేశాలు నెరవేర్చబడక ముందు దానికిని, ఆరాధనకును మధ్యగల సంబంధం మనం తరచుగా జ్ఞాపకం చేయబడుతునే ఉన్నాం![10]

15వ అధ్యాయంలోని పరలోకపు ఆరాధన దర్శనం 14వ అధ్యాయపు అంతంలో తీర్పు దినము వెంట రక్షింపబడినవారు దేవుని సింహాసనం ఎదుట ఉన్నట్టు చిత్రిస్తుందని కొందరు రచయితలు ఒప్పుకొంటారు. యోహాను దినంలో చనిపోయిన నమ్మకమైన క్రైస్తవులను చిత్రించడానికి సంపూర్ణంగా క్రొత్త భాగం ఈ దర్శనములో భాగమైయున్నట్టు నేను నమ్ముతున్నాను:

(1) క్రొత్త భాగం యొక్క సిద్ధపాటుకు ఈ దర్శనం ఒక భాగం: ఏడు ఉగ్రత పాత్రల కుమ్మరింపు.

(2) "సముద్రం" అడ్డుగా యింకను నిలిచేయుంది (4:6; 15:2); మనం ఎరిగినట్టే, కాలాంతమందు "సముద్రము యికను లేదు" (21:1).

(3) మనుష్యులు దేవునికి భయపడుట, జనములు దేవుని యెదుటికి వచ్చుటను గూర్చి పాఠకులు పలికినప్పుడు, వారు భవిష్యత్ కాలాన్ని ఉపయోగించారు (15:4).

ఏదియెలాగున్నా, కాలక్రమమనేది ప్రాముఖ్యమైన సంగతి కాదు.[11] ప్రాముఖ్యమైన విషయమేమంటే, వచనాలు విజయ భావనను చిత్రిస్తూ ఉంటాయి.

యోహాను యిలా అన్నాడు, "మరియు అగ్నితో కలిసియున్న స్ఫటికపు సముద్రము వంటిది ఒకటి[12] నేను చూచితిని" (2వ వ.). 4:6లో "స్ఫటికమును పోలిన గాజువంటి సముద్రమున్నట్టుండెను" అని మనం చూచాం. దేవుని సమీపింపరాని స్వభావాన్ని సముద్రము యొక్క ఉనికి సూచించవచ్చునని మనం అనుకున్నాం, ప్రత్యేకంగా మనం శరీరంలో ఉన్నప్పుడు. 15వ అధ్యాయంలో ఒక క్రొత్త వివరణ చేర్చబడింది: స్ఫటికపు సముద్రము "అగ్నితో కలిసియున్నట్టుంది."[13] అగ్ని అనేది "అగ్నివంటి మహా శ్రమలను" సూచింపవచ్చు (1 పేతురు 4:12) వాటిలోగుండానే విజయశీలురు వెళ్లారు, లేదా పోయబడబోయే దేవుని యొక్క మహోగ్రతయైయుండవచ్చు (ప్రకటన 16:8, 9 చూడు).[14]

యోహాను చూచినవారు "స్ఫటికపు సముద్రమునొద్ద" నిలిచియున్నారు (2సి వ.). "సముద్రపు *దరిని* నిలిచియున్నారు" అని NIV అంది. "మీద" లేక "ప్రక్కన" అని తర్జుమా చేయబడిన గ్రీకు పదం "up to" లేక "by" అని తర్జుమా చేయవచ్చు. ఇక్కడ "by" అనిగాని, "beside" అనిగాని అర్థమైయుంటే, ఇశ్రాయేలీయులు విజయో త్సాహముతో ఎఱ్ఱ సముద్రపు తూర్పు తీరాన నిలిచినదానికి యిది సమాంతరమై యుంటుంది. NASBలోని "on" అనే పదాన్ని మనం నిలిపినట్టయితే, సముద్రపు అడ్డు వారికి యింకా తొందర కలిగించలేదు; వారు విజయోత్సాహముగా దేవుని పరిశుద్ధ సన్నిధానానికి వస్తున్నారు.[15]

ప్రాముఖ్యమైన వివరము ఏమంటే – సముద్రము మీద లేక చెంత నిలిచున్నదెవరు: "ఆ క్రూరమృగమునకును దాని ప్రతిమకును దాని పేరుగల సంఖ్యకును లోబడక వాటిని జయించినవారు"[16] (2బి వ.). ఆ క్రూరమృగము వారిమీద మండిపడింది; దాని ప్రతిమకు నమస్కరించుడని బలత్కారం వారిమీద పెట్టబడింది; ఆర్థికమైన ఆంక్షలు వారిమీద విధింపబడ్డాయి;[17] అయినను వారు మరణమువరకు నమ్మకంగా ఉన్నారు.[18] ఆలాగున వారు జయము పొంది నిలిచియున్నారు. హతసాక్షుల ఒకరి కార్డులో మనం ఏమి చదువుతామంటే, "వారి విజయ దినము తెల్లవారింది, వారి ముఖములలో సంతోషమును, ప్రశాంతమును కలిగి చెరసాలలోనుండి యాంఫిథియేటరునకు నడిచిపోయారు."[19]

జయించినవారు "దేవుని వీణెలుగలవారై" యున్నారు (2డి వ.). ఈ గ్రంథంలో యింతకు ముందు వీణెల సింబాలిజం రెండుసార్లు వచ్చింది (5:8; 14:2); ఇది చివరిదియు, మూడవదియునైయుంది. ఇవి అక్షరార్థమైన వీణెలు కావని యిప్పటికే నీకు అర్థమైయుండాలి.[20] Albertus Pieters వ్రాసినట్టు, 15, 16 అధ్యాయాలలో "అక్షరార్థం" "వ్యర్థం": "దేవుని ఉగ్రతను ఒకడు పాత్రలో పట్టుకొని సూర్యునిలో ఎలాగు పోయగలడు?"[21] వీణెలు "దేవుని స్తుతికిని, ఆరాధనకును ఎక్స్‌ప్రెషన్స్" అయ్యుంటాయని George Ladd నొక్కి చెప్పాడు.[22] "పరలోకపు మధుర స్వరానికి" సింబాలిక్‌గా ఉన్నట్టు A. Plummer వర్ణించాడు.[23]

విజయ శీలురైన ఆ కూటమి పాడుతున్నట్టి పరలోకపు మాధుర్యాన్ని 3వ వచనం పేర్కొంటుంది: "దేవుని దాసుడగు[24] మోషే కీర్తనయు గొఱ్ఱెపిల్ల కీర్తనయు పాడుచున్నారు" (3ఎ వ.). Ladd ఈ విషయాన్ని తెలిపాడు:

> వ్యాకరణ పద్ధతిలో రెండు కీర్తనలను భాష తెలియజేస్తున్నట్టుంది: ఒకటి మోషేది, ఒకటి గొఱ్ఱెపిల్లది. సందర్భాన్నిబట్టి జయశీలురు విజయగీతాన్ని పాడుతున్నారు. పాత నిబంధన, క్రొత్త నిబంధన పరిశుద్ధులకందరికి అది ఎలా పాడాలో తెలుసు ఎందుకంటె ఒకే దేవునిచే పొందిన విడుదలలను వారిరువురు పాడారు.[25]

ఎఱ్ఱ సముద్రపు తూర్పు తీరాన క్షేమంగానున్న ఇశ్రాయేలీయులు అసలైన "మోషే కీర్తనను" పాడారు:[26]

> యెహోవా ఐగుప్తీయులకు చేసిన గొప్ప కార్యమును ఇశ్రాయేలీయులు చూచిరి గనుక ఆ ప్రజలు యెహోవాకు భయపడి యెహోవాయందును ఆయన సేవకుడైన

మోషేయందును నమ్మికయుంచిరి. అప్పుడు మోషేయు ఇశ్రాయేలీయులును
యెహోవాను గూర్చి యీ కీర్తన పాడిరి,
యెహోవాను గూర్చి గానము చేసెదము ఆయన మిగుల అతిశయించి జయించెను;
గుఱ్ఱమును దాని రౌతును ఆయన సముద్రములో పడద్రోసెను.
యెహోవాయే నా బలము నా గానము,
ఆయన నాకు రక్షణయు ఆయెను;
ఆయన నా దేవుడు ఆయనను వర్ణించెదను;
ఆయన నా పితరుల దేవుడు ఆయన మహిమనుతించెదను. ...
నీవు విమోచించిన యీ ప్రజలను
నీ కృపచేత తోడుకొనిపోతివి;
నీ బలముచేత వారిని
నీ పరిశుద్ధాలయమునకు నడిపించితివి (నిర్గమకాండము 14:31–15:13).

"సమాజమందిరపు సేవలో ... ఈ పాట ప్రతి సబ్బాతు దినమున పాడబడుతుంది. భక్తిగల ప్రతి యూదుని మనస్సులో దీని అలంకారము ముద్రవేయబడియుంది."[27]

15:3లోని కీర్తనలో మోషే గొఱ్ఱెపిల్ల యొక్క నామములు జతచేయబడ్డాయి ఎందుకంటే దేవుని ప్రజలను వారిరువురిలో ప్రతి ఒక్కరు క్షేమానికి నడిపించారు. మోషేను మరియు మెస్సీయాను "తొలి విమోచకుడు, కడపటి విమోచకుడంటూ" రబ్బీలు సూచించారు.[28] ఫరోనుండి క్షేమమునకు నడిపింపబడినవారు విజయగీతాన్ని పాడారు, కైసరునుండి నేడు క్షేమముగా ఉన్నవారును విజయగీతం పాడారు: భూమిమీద వారికి ఆపద కలిగింది; యిప్పుడు వారికి విజయం చేకూరింది. భూమిమీద, వారికి నిట్టూర్పు కలిగింది; యిప్పుడు వారికి విజయగీతముంది.[29]

వారి పాటలో అతి విశేషమైన ప్రాధాన్యత ప్రభువుమీద కేంద్రీకరించబడియుండవచ్చు. వారు అనుభవించి నిలిచిన బాధలను వారు పాడలేదు, కాని కనుపరచబడిన దేవుని శక్తిని; వారు సాధించిన దేన్నిగూర్చియు కాదు, ప్రభువు ఏది సాధించారో దాన్నిగూర్చి వారు పాడారు. ఉత్తమ పురుష సర్వనామాలు ("మేము," "మనది," "మన") పాటలో కన్పించవు – దేవుని సూచించుచు అన్నియు ప్రథమ పురుష సర్వనామాలే:

వారు – **ప్రభువా,** దేవా, సర్వాధికారీ,[30] నీ క్రియలు ఘనమైనవి, ఆశ్చర్యమైనవి; యుగములకు రాజా,[31] నీ మార్గములు న్యాయములును సత్యములునై యున్నవి; **ప్రభువా,** నీవు మాత్రము పవిత్రుడవు, నీకు భయపడనివాడెవడు? నీ నామమును మహిమపరచనివాడెవడు? నీ న్యాయవిధులు ప్రత్యక్షపరచబడినవి గనుక జనములందరు వచ్చి నీ సన్నిధిని నమస్కారముచేసెదరని చెప్పుచు ... (3, 4 వచనాలు).[32]

"బైబిలు సాహిత్యమంతటిలో యిది విశ్వాస చర్యను వ్యక్తపరచునదై ఉన్నట్టు"[33] George Ladd పిలిచాడు. "పాత నిబంధనలోని అనేక భాగాలనుండి (సేకరింపబడిన) ఈ పాట కోట్ చేయబడింది,[34] అయితే క్రైస్తవ నిరీక్షణకు ఉల్లాసభరితమైన గీతమును యోహాను ఏకముగా జతకూర్చాడు."[35] ఆ గీతము మూడు దృఢ నమ్మకాలను వ్యక్తపరచింది. గతంలో దేవుడు ఏమి చేశాడో దానిని అది వ్యక్తపరచింది (3బి వ.).

ప్రస్తుతం దేవుడు ఏమి చేస్తున్నాడో దానిపై వారి నమ్మకాన్ని వ్యక్తపరచుతుంది (3సి వ.). భవిష్యత్తులో దేవుడు ఏమి చేయబోతాడో దానిపై వారి నిరీక్షణను అది వ్యక్తపరచుతోంది: "నీకు భయపడనివాడెవడు? నీ నామమును మహిమపరచనివాడెవడు? ... జనములందరు వచ్చి నీ సన్నిధిని నమస్కారము చేసెదరు ..." (4 వ.).

"జనములందరు" అనడంలో సార్వత్రిక రక్షణకు రుజువైయున్నట్టు కొందరు చెప్ప ప్రయత్నించారు, కాని ప్రతి ఒక్కడు రక్షింపబడతాడనే విషయాన్ని బైబిలు తేటపరచలేదు (మత్తయి 7:13, 14). ప్రతి జనములోనుండి మనుష్యులు ప్రభువునొద్దకు వస్తారనే వాస్తవాన్ని ఆ పద ప్రయోగము సూచింపవచ్చు (ప్రకటన 5:9; 7:9లను చూడు).[36] మరోవైపు, తీర్పు దినాన, ప్రతివాని మోకాలు యేసు నామమున వంగి, ప్రతి నాలుక "యేసుక్రీస్తు ప్రభువు అని ఒప్పుకొనుటకు" అది సూచించనూ వచ్చు (ఫిలిప్పీయులకు 2:10, 11). ఎట్లైనా, చివరిలో, కేవలం దేవుడు మాత్రమే పూజనీయుడైయుండాలి గాని – చక్రవర్తి గాని, ఎవడే గాని, ఏదే గాని అయ్యుండకూడదని ఈ మాటలు నొక్కి పలికాయి.

"పరిశుద్ధుడు" అను మాటకు ప్రత్యేకమైన శ్రద్ధను చూపు: "నీవు మాత్రమే పరిశుద్ధుడవు." దేవుని పరిశుద్ధత ఆయన న్యాయానికి సన్నిహితమైన సంబంధం కలిగియుంది:

> ... ఆయన పరిశుద్ధుడైన దేవుడు, ఆయన పాపమును సహింపజాలడు (యెషయా 59:1, 2). ఇది ఆయన స్వభావంలో భాగం. గనుక, పాపము శిక్షింపబడాలనే వాస్తవం దేవుని (అన్యాయమైన లేక) నిరంకుశమయిన శాసనం కాదు, కాని దేవుని సంపూర్ణమైన పరిశుద్ధతనుండియు పాపం యొక్క స్వనాశన స్వభావంనుండియు అది కార్యకారణ భావముగా వచ్చును![37]

ఈ కీర్తనలోనుండి నేను ఏమి వర్తింపజేయగోరుతున్నానంటే, పరలోక సంబంధమైన పల్లవివలె, మనమీద కాకుండ దేవుని మీద మనం దృష్టి నిలుపవలసియుంది. మనం జాగ్రత్తగా ఉండనట్టయితే, మన ఆరాధన యొక్క ప్రాముఖ్యత మనమీదనే – మనం ఏమి చేశాము, ఏమి చేయలేదు, మనం ఏమి చేయాలి, మనం ఏమి చేయకూడదు, మనం ఏమి చేయ సంకల్పిస్తున్నాం. ఇదియంతా చెడ్డదేమీ కాదు; మనం "ఒకరినొకరు ప్రేమించుకొంటు సత్కార్యాలను" జరిగించడానికి పురికొల్పబడవలసియుంది (హెబ్రీయులకు 10:24). ఏదియెలాగున్నా, "మనలను గూర్చి మనమే" అనేది ఆత్మ సంబంధంగా పస్తు పడియుండి, ఉత్సాహము లేనివారముగా ఉండిపోతాం. మనం ఏమి చేయలేమో దేవుడు మాత్రమే చేయగల దానిమీద దృష్టి నిలపడం మేలైన సంగతే.

ఎంతో దీర్ఘకాలం క్రిందట, మనకు అవసరమైన నమ్మికను రాజైన యెహోషాపాతు యిలా వ్యక్తపరచాడు: "–మా పితరుల దేవా యెహోవా, నీవు ఆకాశమందు దేవుడవై యున్నావు, అన్యజనుల రాజ్యములను ఏలువాడవు నీవే; నీవు బాహుబలముగలవాడవు, పరాక్రమము గలవాడవు, నిన్నెదిరించుటకెవరికిని బలము చాలదు" (2 దినవృత్తాంతములు 20:6). మనం దేవుని సన్నిధానానికి చేరుకున్నప్పుడు, ఆయన శక్తిమీద మన దృష్టిని

నిలుపుదాం: ఆయన ఏమి చేశాడు, ఆయన ఏమి చేస్తున్నాడు, ఆయన ఏమి చేయ వాగ్దానం చేశాడో!

## దేవుని సిద్ధపాటు మీద దృష్టి నిలుపు (15:5-8)

1వ వచనంలో పరిచయం చేయబడిన చర్చనీయాంశం 5వ వచనంలో తిరిగి ప్రారంభించబడింది. యోహాను యిలా రాశాడు, "అటుతరువాత నేను చూడగా, సాక్ష్యపు గుడార సంబంధమైన ఆలయము పరలోకమందు తెరవబడెను" (5 వ.). నిర్గమకాండపు సింబల్‌తో కొనసాగించుతూ, సీనాయి కొండ మీద చూపబడిన గుడారము యొక్క ప్రతి రూపాన్ని యోహాను చూచాడు. అరణ్యంలోని "ప్రత్యక్షపు గుడారం [సాక్ష్యపు] మందిరము" అని పిలువబడింది (నిర్గమకాండము 38:21; సంఖ్యాకాండము 1:50; సంఖ్యాకాండము 9:15; 17:7; 18:2; అపొస్తలుల కార్యములు 7:44 కూడ చూడు) ఎందుకంటే పది ఆజ్ఞలు చెక్కబడి వ్రాయబడిన పలకలు దానియందున్నవి. "రాజీలేని డిమాండ్లకును పట్టినపట్టు వీడని న్యాయాన్ని ఈ పలకలు భరిస్తున్నాయి."[38]

ఒకే ప్రయోగంలో "దేవాలయము," "గుడారము" అనే పదాలు రెండును వాడబడడం కొంతవరకు తికమకగానే ఉంది. దేవాలయము, గుడారములనేవి వేరైన నిర్మాణాలుగా మనం భావిస్తాం – సొలొమోను కాలంలో దేవాలయం గుడారము యొక్క స్థానాన్ని తీసికొన్నది. "దేవాలయమని" తర్జుమా చేయబడిన గ్రీకు పదం *naos* అంటే, దేవాలయము లేక గుడారము యొక్క పవిత్ర భాగాన్ని సూచిస్తుంది. ఈ విధంగా, NEB "the sanctuary of the heavenly Tent of Testimony" అని అన్నది.[39] సందర్భంలో, గుడారములో అతిపరిశుద్ధమైన స్థలాన్ని *naos* సూచించవచ్చు. లోపల పది ఆజ్ఞల పలకలుగల నిబంధన మందసముండే చోటును అది సూచిస్తూ ఉండవచ్చు. యూదుల యుగంలో, ప్రత్యేకమైన విధానంలో దేవుడు తన ప్రజలను కలిసికొనడానికి వాగ్దానం చేయబడిన స్థలం.

గుడారం తెరువబడుతున్న ఉద్దేశం పరలోక సంబంధులైన వర్తమానికులను రానివ్వడమే:[40] "ఏడు తెగుళ్లు చేతపట్టుకొనియున్న ఆ యేడుగురు దూతలు ... ఆ ఆలయములోనుండి వెలుపలికి వచ్చిరి" (6ఎ వ.). ఆయన ఆజ్ఞాపించినదానిని నెరవేర్చుటకు వారు ఆయన సముఖమునుండి వచ్చిరని అది నొక్కి చెప్పింది.

ఆ దూతలు "నిర్మలమును ప్రకాశమానమునైన (రాతిని) నారబట్టలను ధరించుకొని, రొమ్ములమీద బంగారు దట్టీలు కట్టుకొనినవారై" యున్నట్టు వర్ణింపబడ్డారు (6బి వ.). రూలు ప్రకారం, ప్రకటన దూతల వస్త్ర ధారణను వర్ణించదు. వారు దేవుని ఏజెంట్లు అని బలపరచడానికి ఈ వర్ణన డిజైన్ చేయబడినట్టుంది: దేవుడు పరిశుద్ధుడు, పవిత్రుడు, గనుక వారు "నిర్మలమును ప్రకాశమానమైన" వస్త్రాలు ధరించుకొనియున్నారు. ముందుగా, ప్రభువైన యేసు రాజ వస్త్రాలను ధరించుకొన్నట్టును, అంటే, పాదములమట్టునకు దిగుచున్న వస్త్రము ధరించుకొని "రొమ్మునకు బంగారు దట్టీ కట్టుకొనియుండినట్టు చిత్రింపబడ్డారు" (1:13); ఈ ఏడుగురును అలాగే వస్త్రధారణ కలిగియున్నారు.[41]

"విపత్కాలమున, అమెరికా దేశపు ప్రసిడెంట్ తన క్యాబినెట్‌ను సమకూర్చినప్పుడు, ... వారు క్యాబినెట్ రూములోనుండి వెలుపలికి వచ్చేటప్పుడు ప్రతి ఒక్కడు వారిని గమనిస్తూ ఉంటాడు. వారు ఏమి చెప్పనున్నారు? ఏమి జరుగనైయుంది?"[42] ఆలాటి యిరుకైన స్థితి మొదట యోహాను, తరువాత అతని పాఠకులు అనుభవించియుంటారు. వారు ఎక్కువసేపు ఊహించవలసిన అవసరతలో లేరు. "అప్పుడా నాలుగు జీవులలో ఒక జీవి,[43] యుగయుగములు జీవించు దేవుని కోపముతో నిండియున్న యేడు బంగారు పాత్రలను ఆ యేడుగురు దూతలకిచ్చెను"[44] (7 వ.).

4వ అధ్యాయంలోని సింహాసనపు దృశ్యంనుండి నాలుగు జీవులను జ్ఞాపకముంచుకో.[45] వారు "సింహాసనమునకు మధ్యను సింహాసనము చుట్టును" (4:6) – సర్వశక్తుని ప్రసన్నతతోనే వారు నివసిస్తారు. వారి చేతుల్లోనుండి పాత్రలు పుచ్చుకొనడమంటే, వ్యక్తిగతంగా దేవునిచేతనే ఆదేశింపబడినట్టు ఔతుంది.[46]

"పాత్రలు" అనేవాటికి గ్రీకు పదం లోతులేని డిషెస్, దేవాలయపు పాత్రలవంటివి, వాటిలోనుండు వస్తువులు తేలికగా దిమ్మరింపవచ్చు.[47] ప్రకటనలో బంగారు పాత్రలను గూర్చి మనం చదివే మరి ఒకే స్థలం – సింహాసనపు దృశ్యంలో, అక్కడ ఇరువది నలుగురు పెద్దలు "ధూపద్రవ్యములతో నిండిన సువర్ణపాత్రలును పట్టుకొనియున్నట్టు" చదువుతాం (5:8). మరల ప్రార్థనలకును, దేవుని ఉద్దేశాలు నెరవేర్చబడడానికిని గల సంబంధం చూస్తాం.

సిద్ధపాటు దృశ్యం చివరి వివరణ కలిగియుంది, అది ప్రాముఖ్యమైనది: "అంతట దేవుని మహిమనుండియు ఆయన శక్తినుండియు వచ్చిన పొగతో ఆలయము నింపబడినందున ఆ యేడుగురు దూతలయొద్ద ఉన్న యేడు తెగుళ్లు సమాప్తియగువరకు ఆలయమందు ఎవడును ప్రవేశింపజాలకపోయెను" (8 వ.).

ప్రాచీన ప్రత్యక్ష గుడార నిర్మాణము పూర్తి అయిన తరువాత నిర్గమకాండము 40:34, 35లో మనం ఈలాటి దృశ్యాన్ని చదువుతాం:

> అప్పుడు మేఘము ప్రత్యక్షపు గుడారమును కమ్మగా యెహోవా తేజస్సు మందిరమును నింపెను. ఆ మేఘము మందిరముమీద నిలుచుటచేత మందిరము యెహోవా తేజస్సుతో నిండెను గనుక మోషే ప్రత్యక్షపు గుడారములోనికి వెళ్లలేకుండెను.[48]

అలాగే, దర్శనములో, దేవుని మహిమ పరలోకపు గుడారమును నింపెను. ఉగ్రత పాత్రలు కుమ్మరింపబడేవరకు ఎవరును లోనికి ప్రవేశింపలేకుండిరి.

"వస్తు జాబితాకొరకు మూయబడెను" అనే గుర్తు స్టోరు కిటికీకి కట్టబడిన దృశ్యాన్ని అప్పుడప్పుడు చూస్తాం. ఉద్యోగస్థులు వస్తు జాబితా పని ముగించేవరకు ఆ స్టోరులోనికి ప్రవేశించినా ప్రయోజనముండదు. దర్శనములోని గుడారము "తీర్పుకొరకు మూయబడింది" అన్నట్టుంది! మారుమనస్సు పొందని వారిమీద దేవుని ఉగ్రత పడేవరకు, ఎవరును – నరులేమి, దేవదూతలేమి – ఆయన (ప్రసన్నతకు) సముఖానికి ప్రవేశింప నొల్లపడదు. కనికరము చూపు సమయం ముగిసిపోయింది. అవకాశముండిన దినం గతించిపోయింది, దేవుని ఉగ్రతకు ఏదియు తాళజాలదు.

దీన్ని తరువాత పాఠంలో యింకా చదువుతాం. ప్రస్తుతానికి, ఉగ్రత పాత్రలను కుమ్మరించడానికి సిద్ధం చేయబడిన మెట్లను గమనించు:

(1) అతిపరిశుద్ధమైన స్థలం తెరువబడింది.
(2) దేవదూతలకు ప్రత్యేకమైన వస్త్రములు యివ్వబడ్డాయి.
(3) దేవదూతలు గుడారంలోనుండి వెలుపలికి వచ్చారు.
(4) పాత్రలు సిద్ధపరచబడ్డాయి.
(5) జీవులలో ఒకడు పాత్రలను దూతలకు అప్పగించారు.
(6) పొగ గుడారాన్ని నింపింది.

ఈ సిద్ధపాటు మెట్లు ఒక ప్రాముఖ్యమైన సూత్రాన్ని ఉదహరించడానికి నేను నొక్కి చెప్పుతున్నాను. అన్ని సమయాల్లో, దేవుడు విషయాలను సరిపెడుతునైనా ఉంటాడు, లేక ఆయన విషయాలను సరిగా పెట్టడానికైనా సిద్ధపరుస్తున్నాడు. కొన్నిసార్లు, దేవుడు ఏమియు చేయనట్టు కన్పించినప్పుడు, ఆయన ఏదో చేయడానికి సిద్ధపడుతున్నాడు. సరియైన సమయం వచ్చినప్పుడు, ఆయన పనిచేస్తాడు, దాన్ని చేయకుండ ఎవరును ఆటంకపరచలేరు.

" '... దేవుడు తన్ను ప్రేమించువారికొరకు ఏవి సిద్ధపరచెనో' అవి కంటికి కనబడలేదు, చెవికి వినబడలేదు, మనుష్య హృదయమునకు గోచరము కాలేదు" అని వ్రాయబడియున్నది (1 కొరింథీయులకు 2:9). దేవుని సిద్ధపాటుపై దృష్టి నిలుపు. నీ విశ్వాసాన్ని కాపాడుకో.

## ముగింపు

ఈ సమయానికి, ప్రకటన మనకు ఇరాన్, ఇరాక్, నవీన కాలపు ఇశ్రాయేలు లేక ఐగుప్తు అనువాటి విషయంగాని, అరబ్బులు, యూరోపియన్ కామన్ మార్కెట్టును గూర్చి గాని లేదా, మిడిల్ ఈస్ట్‌లోని యుద్ధాన్ని గూర్చి గాని సమాచారం అందించడానికి ప్రకటన వ్రాయబడలేదని బహు తేటగా తెలిసియుండాలి.[49] అయితే, క్లిష్ట కాలంలో ఉన్న దేవుని ప్రజలను ఆదరించి బలపరచడానికి అది వ్రాయబడింది. 15వ అధ్యాయంలోని సత్యాలు తొలి శతాబ్దాల్లో ఉండే ఆది క్రైస్తవులకు అవసరం, అవి మనకు కూడ అవసరమే.

(1) దేవునికి సంకల్పముంది.
(2) తన సంకల్పాన్ని జరిగించడానికి దేవునికి శక్తి ఉంది.
(3) అది మనకు అలా కన్పించినా కన్పించకపోయినా – దేవుడు తన సంకల్పాన్ని జరిగిస్తున్నాడు.

సూత్రాలమీద దృష్టి నిలిపి, జీవితంలో ఏ కష్టాన్నైనా జయించవచ్చు![50]

## ఉపదేశకులకు, సువార్తికులకు నోట్సు

ఈ పాఠానికి సాధారణమైన పేరు “మోషే మరియు గొఱ్ఱెపిల్ల కీర్తన.” ఈలాటి పాఠాలలో “విమోచనాగీతము,” “విజయగీతము.” William Hendriksen తన పేరుతో స్థలాన్ని నొక్కి చెప్పాడు, “స్ఫటికపు సముద్రము ప్రక్కన.” G. R. Beasley-Murray “ఆఖరి నిర్గమం” అనే శీర్షికతో 15వ అధ్యాయంలో నిర్గమ భాషను నొక్కి చెప్పాడు. ఈ అధ్యాయానికి Ralph Earle యీ అవుట్‌లైన్ యిచ్చాడు: (1) వేచియున్న దూతలు (1 వ.); (2) జయించిన పరిశుద్ధులు (2–4 వచనాలు); (3) బయటికి వచ్చే దూతలు (5–8 వచనాలు).

వరుసను నీవు తగ్గించగోరితే, 15, 16 అధ్యాయాలలో ఒక ప్రసంగమే చేయవచ్చు. పరిచయంకొరకు 15వ అధ్యాయంలో ఏరుకున్న విషయాన్ని ఉపయోగిస్తూ.

ఈ అధ్యాయంలోని గీతముపైననే ఒక ప్రసంగం చేయవచ్చు (2–4 వచనాలు). పాత నిబంధనలో సంబంధిత లేఖన భాగాలను ప్రస్తావించవచ్చు. గతంలో దేవుడు తన ప్రజలను ఎలా తప్పించి రక్షించాడో పాత, క్రొత్త నిబంధనలోనుండి ఉదహరించవచ్చు – దేవుడు తన ప్రజలను నేడును విడిపించుననని ఉదాహరణలను చూపవచ్చు.

సూచనలు

[1]దృష్టి నిలుపుటను గూర్చి నీకు తెలిసిన ఉదాహరణలను వివరించు: అంధకారంలోనుండి వెలుగులోనికి వెళ్లుటపై, తొలిగా మేలుకొనుటపై లేక తలపై ఒక దెబ్బ వేసిన తరువాత. [2]“సూచన” అనే పదము సాధారణము కాని, విశేషమైనదాన్ని సూచిస్తుంది. “ఆశ్చర్యకరమైన మరియొక గొప్ప” అనే మాటలు ఈ భావాన్ని తిరిగి అమలుపరచుతాయి. [3]7వ వచనంవరకు దూతలకు “తెగుళ్లు” యివ్వబడలేదు; 1వ వచనం అధ్యాయమంతటికి శీర్షికనిస్తుంది. [4]“చివరి,” “సమాప్తమైనవి” అనే మాటలు తరువాత పాఠంలోని మొదటి భాగంలో చర్చింపబడతాయి. ఆ చర్చను నీవు ముందుగానే వీక్షించవచ్చు. [5]ఏడుగురు దూతలు పాత్రలలో చిత్రింపబడుట ఈ పాఠంలో చేర్చబడింది. మొదటి పాత్ర ముందుగానే కుమ్మరించడం జరిగింది (ఒక దూత ఖాళీ పాత్రతో ఉంది), రెండవ పాత్ర కుమ్మరింపబడనైయుంది. ముఖములు పైకెత్తుకున్న దూతలతో రెండు సత్యాలు గుప్తమైయున్నాయి: దేవుని ఆదేశాలు లేకుండ వారు క్రియ జరిగించారు, ఆయన నీతిమంతుడు న్యాయవంతుడునైయున్నందున వారు దేవుని స్తుతించుతారు. [6]John Risse, “The Last Word on Scripture,” Sermon preached at the Southern Hills church of Christ in Abilene, Texas, on 16 September 1990. [7]G. B. Caird, *A Commentary on the Revelation of St. John the Divine* (London: Adam & Charles Black, 1966), 197. [8]ప్రకటన 18:4, 8; 21:9; 22:18ల్లో మరోసారి మనం తెగుళ్లను చూస్తాం – అయితే ఈ లేఖన భాగాలు 16వ అధ్యాయంలోని తెగుళ్లను తిరిగి సూచిస్తాయి. [9]“దేవుడు జ్ఞాపకం చేసికొన్నప్పుడు” అనే ఈ పుస్తకంలోని పాఠాన్ని చూడు. [10]ఆరాధన అనేది వ్యర్థం చేసే సమయం. “ఆ సమయంలో బయటికి వెళ్లి లోక సమస్యలను గూర్చి ఆలోచించడం మంచిదని కొందరు నమ్ముతారు.” లోక సమస్యల విషయంలో మనం “చేయగల” మహా ప్రాముఖ్యమైన సంగతి దేవుని ఆరాధించడమని ప్రకటన బోధిస్తుంది.

[11]ప్రకటనలో కాలక్రమం అంత ప్రాముఖ్యం కాదు; దర్శనాలు వెనుకకు ముందుకు వెళ్లుతుంటాయి. [12]యోహాను చూచినవాటిలో అక్షరార్థం కానివాటిని మనం చూస్తూ మాటిమాటికి జ్ఞాపకం చేయబడుతూ ఉంటాం. అలా జ్ఞాపకం చేయబడేవాటిలో “వంటిది” అనేది ఒకటి. [13]ఈ దృశ్యం అక్షరార్థం కానేరదని ప్రస్తావించనవసరం ఉండదు: సముద్రపు నీరు నిప్పునైనా ఆర్పివేస్తుంది లేదా నిప్పు సముద్రాన్ని ఆవిరి చేస్తూనైనా ఉంటుంది. [14]నిర్గమకాండపు భాష ఈ అధ్యాయంలో ఎంతో ప్రబలంగా ఉన్నందున, దీనిని ఆత్మ సంబంధమైన ఎర్ర సముద్రమును సూచిస్తున్నట్టు కొందరు భావిస్తారు. ఇది

సాధ్యమే కావచ్చు. "అగ్నికి" సింబాలిక్ (సిగ్నిఫికెన్స్) ప్రాధాన్యత లేదు. దృశ్యాన్ని పెంచడానికి యిది కేవలం ఒక వివరం మాత్రమే. సూర్యాస్తమయ సమయంన నీటి మడుగు యొక్క దృశ్యాన్ని కొందరు చూస్తారు. నా ఆస్ట్రేలియా అనుభవంతో, (రాతిలో ఎరుపు కాంతి) పాల రంగు గల రత్నపు రాయి నేను జ్ఞాపకం చేయబడ్డాను. [15]"ప్రక్కన" అనేదానికంటె "మీద" అనే మాటను లేఖనం అభిమానిస్తుంది. రెండింటిలో ఏదైనా సాధ్యమే ఏ యితర లేఖనాన్ని అతిక్రమించదు. [16]"క్రయ విక్రయములు చేయడానికి" అనుమతి నిచ్చే "మార్కు" వాని సంఖ్యయే (13:16, 17). "వాని పేరు యొక్క సంఖ్యకు సంబంధించిన నోట్సు కొరకు" ఈ పుస్తకంలో ముందు కన్పించే "అది చేర్చబడదు!" అనే పాఠంలో చూడు. [17]చివరి ఫుట్‌నోటును చూడు. [18]పరలోకపు ఆరాధకుల దృశ్యం కేవలం హతసాక్షులను మాత్రమే 15వ అధ్యాయం చిత్రించదు, మరణంవరకు నమ్మకమైనవారిని చిత్రిస్తుంది (ప్రకటన 2:10). [19]Quoted in William Barclay, *The Revelation of John,* vol. 2, rev. ed., The Daily Study Bible Series (Philadelphia: Westminster Press, 1976), 118. [20]ఈ సందర్భంలో వీణెలు పట్టుకొనియున్నట్టే ఉన్నారు కాని వీణెలు వాయించుతున్నట్టు చెప్పలేదు గమనించు. అయితే, వారు పాడారు.

[21]Albertus Pieters, *Studies in the Revelation of St. John* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1954), 243. [22]George Eldon Ladd, *A Commentary on the Revelation of John* (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1972), 204-5. వీణెలు "స్తుతికి సింబల్‌గా" ఉన్నట్టు రే సమ్మర్స్ అన్నాడు (*Worthy Is the Lamb* [Nashville: Broadman Press, 1951], 184). [23]Alfred Plummer, "The Revelation of St. John the Divine," in *The Pulpit Commentary,* vol. 22, *Epistles of Peter, John & Jude*, *The Revelation,* ed. H. D. M. Spence and Joseph S. Exell (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1950), 382. [24]మోషే తరచుగా దేవుని సేవకుడని సూచింపబడ్డాడు (నిర్గమకాండము 14:31; యెహోషువ 14:7; 1 దినవృత్తాంతములు 6:49; దానియేలు 9:11). [25]Ladd, 205. [26]ప్రకటన 15:3, 4; ద్వితీయోపదేశకాండము 32; 33; కీర్తనలు 90 అనే మోషే రచించిన యితర కీర్తనలలో ప్రకటన 15:3, 4 పదజాలం కన్పించవచ్చు. వీటితోపాటు, (దైవ ప్రేరేపితము కాని) యూదుల పారంపర్యాలలో, మోషే 91–100 కీర్తనలు వ్రాసినట్టు చెప్పబడుతుంటాయి. [27]Robert Mounce, *The Book of Revelation,* The New International Commentary on the New Testament Series (Grand Rapids, Mich.: Wm. B. Eerdmans Publishing Co., 1977), 287. [28]Quoted in Martin H. Franzmann, *The Revelation to John* (St. Louis: Concordia Publishing House, 1976), 105. [29]ఈ వాక్యము, గత రెండు వాక్యాలు Albert H. Baldinger, *Preaching From Revelation: Timely Messages for Troubled Hearts* (Grand Rapids, Mich.: Zondervan Publishing House, 1960), 84నుండి తీయబడ్డాయి. [30]"Almighty" (సర్వశక్తుడు) అనే స్వభావ లక్షణము ప్రకటనలో దేవునికి తొమ్మిదిసార్లు ఆరోపింపబడింది, క్రొత్త నిబంధనలో మరొక్కసారి మాత్రమే అది ఉపయోగింపబడింది (2 కొరింథీయులకు 6:18). రోము యొక్క బలము శక్తితో ఎదుర్కొనడానికి సర్వశక్తిగలవాడు దేవుడేయను వాస్తవం క్రైస్తవులు జ్ఞాపకం చేయబడవలసియుంటారు.

[31]KJVలో "King of saints" అని ఉంది, NIVలో "King of the ages" అని ఉంది. వ్యత్యాసం ప్రాముఖ్యం కాదు. దేవుడు అన్నిటికి, అందరికి రాజే. [32]ఈ కీర్తన కీర్తనల గ్రంథంలోని కీర్తనలవలె ఉంది. మొదట నాల్గు లైన్ల రూపాన్ని "synonymous parallelism" అని అంటారు: ఒకటవ, మూడవ లైన్లు ప్రాథమికంగా ఒకేవిధంగా ఉంటాయి, రెండు, నాల్గు లైన్లు ఉన్నట్టే. [33]Ladd, 205. [34]ఒకటి, రెండు లైన్ల కొరకు కీర్తనలు 92:5; 98:1; 111:2; 139:14లను చూడు. మూడు, నాల్గు లైన్ల కొరకు కీర్తనలు 145:17 చూడు. అయిదవ లైను కొరకు, కీర్తనలు 86:9 చూడు. ఆరవ లైను కొరకు, 1 సమూయేలు 2:2; కీర్తనలు 99:3; 111:9లను చూడు. ఏడవ లైను కొరకు, కీర్తనలు 86:9 చూడు. చివరి లైన్ కొరకు కీర్తనలు 98:2 చూడు. [35]Caird, 198. "Collection" అనేదానికి బదులు Caird "cento" అనే పదాన్ని ఉపయోగించాడు. "Cento" అంటే, పలు రచయితలతో కూడిన ఒక సాహిత్యపు పని. [36]All (సమస్తము) అనే పదం కొన్నిసార్లు బైబిల్లో ఈ భావంతో వినియోగించబడింది (మత్తయి 3:5 చూడు). [37]David Roper, *Jesus Christ and Him Crucified* (Arvada, Colo.: Christian Communications, 1976), 41. [38]D. T. Niles, *As Seeing the Invisible: A Study of the Book of Revelation* (New York: Harper & Brothers, 1961), 84. [39]NASB నా ప్రతిలో మార్జిన్ నోట్సులో "temple"కు "sanctuary" అని ఉంది. [40]11:19లో నిబంధన మందసాన్ని బయలుపరచడానికి గుడారము తెరువబడింది; ఈసారి, ఉద్దేశం దేవదూతలు వెడలిపోవుటకు అనుమతి కొరకు.

[41]వస్త్రధారణ యాజకుల వస్త్రధారణను సూచిస్తుందని కొందరు నమ్ముతారు. అది సాధ్యమే. [42]Jim McGuiggan, *The Book of Revelation,* Looking Into the Bible Series (Lubbock, Tex.: International Biblical Resources, 1976), 229. [43]నాల్గు జీవులలో ఏ జీవి పాత్రలను దూతలకిచ్చాడు? లేఖనం చెప్పడం లేదు, అది ప్రాముఖ్యం కాదు. ముందుగా, నలుగురిలో ప్రతి ఒక్కనికి "మాట్లాడే పాత్ర" డ్రామాలో ఉంది, వారు నలుగురు రౌతులను పిలిచారు (6:1, 3, 5, 7). ఇప్పుడు వారిలో ఒకనికి మాట్లాడని భాగముంది దేవుని సముఖములోనుండి అతడు పాత్రలను తెచ్చాడు. [44]ఈ అధ్యాయంలో దేవునికిని, మృగమునకును మధ్య అనేక తారతమ్యాలు గుప్తం చేయబడ్డాయి వాటిలో యిది ఒకటి. మృగం గతించిపోతుంది. గనుక భక్తి కనుపరచవలసింది దేవునికే గాని మృగానికి కాదు. [45]ప్రకటన 2లో కన్పించే "సంగతులను అవలోకనంలో ఉంచుట" అనే ప్రసంగంలో నాల్గు జీవులపై నోట్సు చూడు. [46]పాత్రలు జీవుల యొద్దనుండి రావడంలో చేర్చబడిన ప్రాముఖ్యతలను కొందరు చూస్తారు. జీవులు ప్రకృతియంతటికి సింబాలిక్‌గా ఉన్నారని, పలు పాత్రలు ప్రకృతి విపత్తులను చిత్రిస్తున్నాయనే వాస్తవంతో వారు ముడివేస్తారు. ఏదియెలాగున్నా, జీవులు దేవునికిని దూతలకు మధ్య నిలిచియున్నారనేదానిలో "లోతైన" ప్రాముఖ్యత లేకపోవచ్చు. [47]NIVలో "vials" అని ఉంది. అవి సాధారణంగా, చిన్న, సన్నని మెడగల పాత్రలై ఉంటాయి. [48]దేవాలయ నిర్మాణం పూర్తి కాగా అదే సంగతి జరిగింది (1 రాజులు 8:10, 11; 2 దినవృత్తాంతములు 5:13, 14లను చూడు). దీనికి సంబంధించిన లేఖన భాగం యెషయా 6:4. అక్కడ దేవాలయము దేవుని మహిమతో నింపబడియున్నట్టు ప్రవక్త చూచాడు. [49]Milo Hadwin, *The Overcomers: Sermons on Revelation* (Arlington, Tex.: Mission Printing, n.d.), 157నుండి ఈ వాక్యం సేకరించబడింది. [50]నీవు ఈ సమాచారాన్ని ప్రసంగంలో ఉపయోగించినట్టయితే, వారు దీవించబడునట్లు "దేవునియొద్దకు రమ్మని" వారిని ప్రోత్సహించు (యాకోబు 4:8). క్రీస్తులోనికి బాప్తిస్మం పొందనివారు ఆలాగు చేయవలసియుంటుంది (మార్కు 16:15, 16; అపొస్తలుల కార్యములు 2:36–38; గలతీయులకు 3:26, 27). నులివెచ్చనగా ఉన్న క్రైస్తవులు ప్రభువునకు ఆయన సంఘానికి పునరుద్ధరింపబడవలసియుంటుంది (అపొస్తలుల కార్యములు 8:22; గలతీయులకు 6:1; యాకోబు 5:16).

## రివ్యూ మరియు చర్చ కొరకైన ప్రశ్నలు

1. 7వ వచనంలో "ఏడు తెగుళ్లను" ఏమని పిలిచారు?
2. ఐగుప్తులోని 10 తెగుళ్లను రివ్యూ చేయి. వాటి ఉద్దేశమేమి?
3. ప్రకటనలో "తీర్పు యొక్క మూడు చక్రాలేవి"? ఆ చక్రాలు సమాంతరాలైనా అవి ముందుకు వృద్ధిచెందాయి. వాటి అభివృద్ధిని పాఠం ఎలా వ్యక్తపరచింది?
4. సముద్రము యెదుటనున్న సముద్రాన్ని గూర్చి ముందుగా చెప్పినదాన్ని రివ్యూ చేయి. 15:2లో సముద్రము "అగ్నితో కలిసియున్నదనుటలో" ఏదైనా ఉంటే, ప్రాముఖ్యమేమి?
5. వీణెలు ప్రకటనలో చివరిసారిగా ప్రస్తావించబడ్డాయి. అవి అక్షరార్థమైన వీణెలా?
6. నిర్గమకాండము 15లో, అసలైన "మోషే కీర్తనను" రివ్యూ చేయి. పాపంనుండి విడుదలకు ఐగుప్తు దాస్యంనుండి ఇశ్రాయేలీయులు విడిపించబడడం ఎలా సమాంతరమైయుంటుంది?
7. విజయశీలురైనవారు మోషే కీర్తనయు, గొఱ్ఱెపిల్ల కీర్తనయు పాడినప్పుడు వారి పాట దేనిపై కేంద్రీకరించింది? వారు అనుభవించిన బాధలను అది సూచించిందా? "ప్రభువా, మమ్మును ఎందుకు బాధలకు అప్పగించావు" అని వారు అడిగారా?

8. వారి పాఠంలో వివిధ సత్యాలను ఉదహరించడానికి బైబిలు సంబంధమైనవిగా నేటి ఉదాహరణలు గాని నీవు ఆలోచింపగలవా?
9. “మనలను గూర్చిన నిబ్బరమైన ఆహారం పస్తు పడియున్నవాని గాను, ఉత్సాహము లేనివాని గాను చేయునని” ఈ పాఠం అంటుంది. నీవు ఏకీభవిస్తావా? నిరాకరిస్తావా?
10. ఆ ఏడుగురు దూతల వస్త్రధారణను చర్చించు – అందులో ఏదైనా ప్రాముఖ్య ముంటుందా?
11. దేవుని మహిమ యొక్క పొగతో గుడారం నిండిందంటే అర్థమేమి?
12. 15వ అధ్యాయంనుండి నేర్చుకోవలసిన అతి ప్రాముఖ్యమైన పాఠాలు ఏవని తలంచుతావు?



అగ్నితో కలిసియున్న స్ఫటికపు సముద్రము విజయశీలురైన పరిశుద్ధులు (15:2)